రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## అర్హులందరికీ రుణమాఫీ : ఏడిఏ రాజరత్నం


రైతులతో మాట్లాడుతున్న ఏడిఏ రాజరత్నం

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ అర్హులైనవారందరికి అందుతుందని ఏడిఏ రాజ రత్నం అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి, తుమ్మలపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇందులో బాగంగ రైతులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటి వరకు రెండు లక్షల వరకు రుణమాఫి చేసిందని అన్నారు. రెండు లక్షలు దాటిన వారి వివరాలను ఇంకా విడుదల చేయలేదని ఆయన పెర్కొన్నారు. రుణమాఫీ జరిగిన వారి వివరాలలో ఏవైన మార్పులు చేర్పులు ఉంటే సరిచేసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతిష్టించాలి


మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ముల్లి పావని

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో గురువారం ఆదిలీల ఫౌండేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీవాణి జందేల్ ఆధ్వర్యంలో 100 మందికి ఉచితంగా మట్టి వినాయకులను మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు కొమ్మ గోని రమాదేవి, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావులు విచ్చేసి మట్టి గణేశ్ ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. నాయకులు యాదగిరిరావు, మమతశర్మ, ఆదిలీల పౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్ల నాగేంద్రరావు, భవితారాణి, గజానంద్, బాల్‌రెడ్డి, సల్ల శివ పాల్గొన్నారు.


ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికాగుప్త, డిఇఓ విజయకుమారి

## ఉపాధ్యాయ వృత్తి మహాగొప్పది

### బాధ్యతాయుతంగా వ్యవరించాలి : కలెక్టర్

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహాగొప్పదని, ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగ వ్యవరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గురుపూజోత్సవం సందర్భంగ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి జిల్లా స్థాయిలో ఎంపికైన 46మంది ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రాముఖ్యత విద్యార్థులకే కాకుండ అందరికి ఆదర్శంగ ఉండాలన్నారు. గురువు ప్రాముఖ్యతను అందరికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్ననాటి నచ్చిన ఉపాధ్యాయులను విద్యార్థులు రోల్‌మోడల్‌గా తీసుకుని ముందుకు వెళతారని ఆ దిశలో ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మంచి గుర్తింపును పొందాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉపాధ్యాయుల ద్వార లక్షల మంది విద్యార్థులు చదువుకుంటారని వారి భవిషత్ బాగుండాలని, ఉపాధ్యాయులు ఇచ్చే ఫలితాలు ర్యాంకులతో, మార్కులతో కాకుండ వారి జీవితాల్లో మార్పులు తీసుకవచ్చేలా ఉండాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవపదమైనదని, విద్యార్థుల భవిషత్ ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి మెమొంటోలను కలెక్టర్ గౌతమ్ అందజేశారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తతో పాటు డిఇఓ విజయకుమారి, ఎంఇఓ వసంతకుమారి, పలువురు ఎంఇఓలు, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

**షాబాద్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** సమాజంలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి వెలుగులు నిపేది ఉపాధ్యాయులే అని, పవిత్రమైన వృత్తికి న్యాయం చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఈవో శంకర్ రాథోడ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు తీసుకున్న వారిని సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని కోరారు. సమాజంలో చెడును పారద్రోలడంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులే అని అన్నారు. విద్యార్థులు మంచి కావాలన్న,చెడు కావాలన్న ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు లక్ష్మణ్, జయరాజ్, స్వప్న, అంజమ్మ, సింహాద్రినాయుడు, ఆశోక్‌లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్‌రెడ్డి, కృష్ణ, నాయకులు నర్సింలు, ఆనంద్, పెంటయ్య, గణేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పిటిసిలో స్పోర్ట్స్ మీట్


క్రీడాపోటీలో పాల్గొన్న అభ్యర్థులతో ఎస్పీ మధుకర్ స్వామి

**మేడ్చల్, సెప్టెంబర్ 5. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధి కండ్లకోయలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు 700 మంది ఉండగా వారికి వివిద రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు కళాశాల ప్రిన్సిపల్, ఎస్పీ మధుకర్ స్వామి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేష్ బాబు, డిఎస్పీ జవహర్, పోలీస్ శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో బండి రాఘవరెడ్డి వర్ధంతి

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచు బండి రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగ ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కుమారుడు బండి రాంరెడ్డి ఆధ్వర్యంలో పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. గురువారం శామీర్‌పేటలోని అలియాబాద్ గ్రామ బస్టాప్ వద్ద ఉన్న రాఘవరెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# గురువులు చూపిన మార్గమే శిరోధార్యం

### ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే పాదాభివందనం

### ఘనంగా గురుపూజోత్సవం


రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** సమాజంలో మీరు చూపిన మార్గమే మాకు శిరోధార్యం.. మీ మాట ఎన్నటికి జవదాటం... అన్యాయాలు అక్రమాలకు దూరంగా ఉంటాం... పది మందిని సమాజంలో ఆదుకుంటాం మీ మాటే మాకు శాసనం అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురుపూజోత్సవం సందర్భంగా గురువులకు హామీ ఇచ్చారు. గురుపూజోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆయన ప్రతి ఒక్కరికి పేరు పేరునా పాదాభివందనాలు చేస్తూ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్యాంసుం దర్‌రెడ్డి, విశాల, వెంకటరామిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాం త్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, తదితర నేతలు హాజరయ్యారు. గురువలను సన్మానించిన అనంతరం వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... చిన్ననాడు తనకు గురువల బోధించిన పాఠాలు ఇంకా గుర్తున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వారు చూపిన మార్గాన్ని వదలనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... గురువు గొప్పదనం మాటల్లో చెప్పలేనిదని అన్నారు. ఈ ప్రపంచానికి దిక్సూచి గురువని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు వంగూరి గంగిరెడ్డి, నరసింహ్మారెడ్డి, శివనాగయ్య, జనార్ధన్, మహమ్మద్‌అలీ, మన్నాన్, వేణుగోపాల్, గోపాల్‌రెడ్డి, మదన్మోహన్, అర్జునప్ప, స్వరాజ్‌బాబు, మహిళా రిటైర్డ్ ఉపాధ్యాయులను పలువురుని సన్మానించి ఎమ్మెల్యే పాధాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చెన్నయ్య, ఆగిరి రవికుమార్ గుప్తా, సరాపు జగదీష్, చెంది తిరుపతిరెడ్డి, రఘు, ముబారక్‌ఖాన్, రామారావు, బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, ఖాదర్‌గోరి, పురుషోత్తంరెడ్డి, సురేష్‌రెడ్డి, అందెమోహన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.


సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

# వినాయక ఉత్సవాల్లో డిజెలకు అనుమతి లేదు

### మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరం ఏసీపి లక్ష్మీకాంత్ రెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** వినాయక మండపాల్లో డీజేలకు అనుమతులు లేవని, ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని మహేశ్వరం డివిజన్ ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని వత్తుల రఘుపతి కాంప్లెక్స్‌లో మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ యువజన సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి వినాయక ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భావనతో వినాయక చవితి పండగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. 15 ఫీట్లు, ఆపైన ఉన్న విగ్రహాలకు సంబంధించిన నిమజ్జన సమాచారాన్ని పోలీసులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. వినాయక మండపాల వద్దకు ప్రత్యేక పూజల కోసం విఐపి అధికారులు ఎవరైనా వస్తే ముందుగానే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వినాయక మండపాలలో ఖచ్చితంగా రాత్రి సమయంలో ఇద్దరు లేదా నలుగురు ఉండి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. అనుమతి లేకుండా డీజేలు పెట్టి భారీ శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో మండప వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ పోర్టల్. టీఎస్‌పోలీస్.జి.ఓ.వి.ఎన్ అనే లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నిర్వాహకులకు ఎలాంటి సందేహాలు ఉన్నా స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, దేవేందర్ నాయక్, యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### విరాళాలు ప్రకటించిన ప్రముఖులు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** చిన్ని చిన్ని చినుకులే సెలయేళ్లుగా మారుతాయి... ఒక్క రూపాయి రూపంలో వసూలు అయ్యే చందాలు లక్షలు, కోట్లుగా అవతరిస్తాయి. అందుకే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేశాడు అడుగు ముందుకు... తాను చదివిన ప్రభుత్వ కళాశాలను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ఇందులో భాగంగా నిర్వహించిన తొలి సమావేశంలోనే రూ.25లక్షలు విరాళాల రూపంలో వసూలు కావడం విశేషం. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కాశీనాథ్‌రెడ్డి చెరో ఐదు లక్షల చొప్పున ప్రకటించడమే కాకుండా కళాశాల నిర్మాణం జరిగే వరకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను సత్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనంతరం కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ద్వారా అధ్యాపకులను ముందుగా సత్కరించిని ఆయన అనంతరం కళాశాల అభివృద్ధికి తాము చేయబోయే కార్యక్రమానికి విరాళాలు ఇవ్వవలసిందిగా అక్కడ హాజరైన నేతలను కోరారు. నేతలు ఎం.డి. ఖాదర్‌గోరి, మహ్మద్ ఇబ్రహీం తదితరులు లక్ష రూపాయలు ప్రకటించగా, రూపాయలు 500తో మొదలుపెట్టి 20 వేల వరకు చాలా మంది ప్రకటించారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇతర రంగాలో ఉన్న పెద్దలతో విడతల వారిగా సమావేశం ఏర్పాటు చేసి వారి ద్వారా విరాళాలు సేకరించి కళాశాలను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు.

**టార్గెట్ జనవరి...**

ఈ కళాశాల నిర్మాణానికి సంబంధించి గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సమాశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో ఒక మోడల్ కాలేజీగా ఈ కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అయితే కళాశాలలో ప్రస్తుతం సత్వరమే పరిష్కరించాల్సిన సమస్యల గురించి ప్రిన్సిపాల్ తనకు వివరించారని ఆ సమస్యలను వెంటనే నేరవేరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**అండగా ఉంటాం...**

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి**

కళాశాల నిర్మాణం విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అన్ని విధాల అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ... కళాశాల నిర్మాణ బాధ్యతను అంకిత భావంతో పూర్తి చేయగల సమర్థత శంకర్‌కు ఉందని, ముఖ్యమంత్రితో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. కళాశాల బాధ్యత మేము చూసుకుంటాం... మీరు విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించి కళాశాలను నెంబర్ వన్‌గా నిలపాలి.కళాశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళం ప్రకటిస్తున్నట్లు జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడారు.

**మీడియా సహకారం...**

ఈ నిర్మాణంలో సీనియర్ జర్నలిస్టు ఖాజాపాష కేపీ 21వేలు, ఏబీఎన్ చందు 5116, రంగనాథ్ 500, ఇలియాస్ 5116 రూపాయలను విరాళాలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేతలు చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, రఘు, జమృత్‌ఖాన్, ఆగీరు రవికుమార్‌గుప్త, సరాపు జగదీష్, చెందితిరుపతిరెడ్డి, రఘు, ముబారక్, రామారావు, బస్వం, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శకులు గురువులే

**కొత్తూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**

గురుపూజోత్సవం సందర్భంగా విద్య బోధించే గురువులకు కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా కొత్తూర్ పురపాలికలో శ్రీవెంకటరమణ స్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ శ్రీ వెంకటరమణ స్కూల్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు అనేది ఈ ప్రపం చానికి దిక్సూచి, గురువు లేకపోతే సమాజం అభివృద్ధి చెందదని గురువు మన జీవనానికి మార్గమని అన్నారు. శ్రీవెంకటరమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్


శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం ఏర్పాట్ల నిమిత్తం సందర్శించిన మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐ శ్రీనాథ్, మండల, మున్సిపల్ అధికారుల బృందం

## నిమజ్జన ఏర్పాట్ల కోసం స్థల పరిశీలన

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వినాయకుల నిమజ్జన ఏర్పాట్ల కోసం మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎంపిడిఓ మమతాబాయి, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్,పలువురు అధికారుల బృందం పాల్గొని స్థల పరిశీలన చేశారు. గురువారం శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు వినాయక నిమజ్జన ఏర్పాట్ల నిమిత్తం స్థలాన్ని వారు విచ్చేసి పరిశీలించారు. ఈ నెల 7వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వినాయకుల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తుగానే నిమజ్జన ఏర్పాట్ల కోసం సంబంధిత అధికారులు సందర్శించారు. దీనిలో మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, శామీర్‌పేట ఎంపిడిఓ మమతాబాయి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్, ఇరిగేషన్ ఎఇ, ఆర్అండ్‌బి, ఫైర్‌డిపార్ట్‌మెంట్ అధికారి, రెవెన్యూ, విద్యుత్, అటవీ, మత్స్యశాఖ, చెరువుకట్టమైసమ్మ నిర్వాహణ కమిటీ వారు పలువురు పాల్గొని వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించుకుని పలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. చెరువు వద్ద బారికేడ్స్, క్రేన్స్, విద్యుత్ సౌకర్యం, పారిశుద్యం, పోలీసు బందోబస్తు, వైద్యశిబిరం, ట్రాఫిక్, పలు శాఖలకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేయాలని నిర్ణయించారు. వివిధ శాఖల అధికారులు అందరు సమన్వయంతో ఉండి వినాయక ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగ జరగటానికి కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అధికారులు భావించారు. మండల, మున్సిపల్ సంబంధిత వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గోదాములు కూల్చివేతలు


గోదాముల భవన నిర్మాణాలను జెసిబిలతో కూల్చివేస్తున్న తూంకుంట మున్సిపల్ అధికారులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో అక్రమంగ గోదాముల నిర్మాణాలు కొనసాగుతున్నట్లు గుర్తించిన తూంకుంట మున్సిపల్ అధికారులు ఎట్టకేలకు జెసిబిలతో కూల్చివేతలు చేపట్టారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ ఆదేశాల మేరకు తూంకుంట మున్సిపాల్టీ టౌన్‌ప్లానింగ్ అధికారి మణిహారిక ఆధ్వర్యంలో సిబ్బంది జెసిబిలను పెట్టి కూల్చివేతలకు దిగటం జరిగిందన్నారు. తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను సహించేది లేదని, ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. చాలా రోజుల తరువాత అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలకు చర్యలు చేపట్టటం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనిలో టిపిఓ మణిహారికతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించండి : మాజీ ఎమ్మెల్యే



మట్టి వినాయకులను పంపిణీచేస్తున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**కొందుర్గు, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** ప్రకృతిలో పర్యావరణనాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులనే పూజించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డిలు ప్రజలను కోరారు. గురువారం మండల కేంద్రంలోని జీఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని కష్టమర్లకు ఇండ్లలో ప్రతిష్టించేందుకు ఉచితంగా ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలు వచ్చి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రూరల్ సీఐ సత్యనారాయణ, తహసీల్దార్ రమేష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఎస్సైలు జె.కృష్ణయ్య, విజయ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు రామకృష్ణ, చలివేంద్రపల్లి రాజు, ఆంజనేయులు, శ్రీధర్‌రెడ్డి, భూపాలచారి, హన్మంత్‌రెడ్డి, సత్యప్రమోద్‌రావు, బాబురావు, ప్రేమ్‌కుమార్, భీంసేన్, నీల నర్సింహులు పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన కొడంగల్ మున్సిపల్ చైర్మన్


డిజీపీ జితేందర్‌కు మట్టి వినాయకుడిని అందిస్తున్న కొడంగల్ మున్సిపల్ చైర్మేన్

**కొడంగల్,సెప్టెంబర్ 5ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర డిజీపీ జితేందర్‌ను కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి కలిశారు.గురువారం హైద్రాబాద్‌లోని డిజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎకో మట్టి వినాయకుడిని అంద జేశారు. అలాగే హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఇంటలిజెన్స్ చీఫ్ బి.శివధర్‌రెడ్డి,హోమ్ స్పెషల్ సెక్రటరీ రవిగుప్తలను మున్సిపల్ చైర్మేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు ఎకో మట్టి వినాయకుడిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అందరం మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం పర్యావరణాన్ని కాపా డుదాం అని పిలుపునిచ్చారు.


పాటుకాలులో వర్షపు నీటిలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న తాజా మాజీ ఎంపిసిటి కొమ్ము కృష్ణ

## అదిరిందయ్యా కృష్ణయ్యా..!

### పాటు కాలువలో పిచ్చిమొక్కల గింపు అభినందించిన గ్రామస్తులు

**నందిగామ, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త):** చేయిచేయి కలిపారు ..పాటు కాలువలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. పీకల్లోతు వర్షం నీటిని సైతం లెక్కచేయక ఊరిచేరువు కోసం ప్రాణాలకు తెగించి ముందుకు సాగారు మాజీ ఎంపిసిటి కొమ్ము కృష్ణ నందిగామ మండల కేంద్రంలో ఉన్న అంబపురం చెరువుకు వర్షపునీరు వచ్చే పాటు కాలువలో ముళ్ల చెట్లు పిచ్చిమొక్కలతో నిండి వర్షపునీరు పక్కదారి పడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న తాజా మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ తన అనుచర వర్గం చా కలి నరసింహులు పిట్టల రాములు జాంగారీ మరికొందరితో కలిసి యుద్ధ ప్రాతిపదికన శ్రమదానం చేసి చెరువుకు వర్షపు నీటిని మళ్లించారు. అంతే కాకుండా సొంత ఖర్చులు వెచ్చించి జెసిబి సాయంతో పాటు కాలు వను పునరుద్ధరించారు. చెరువు నిండితే జంతు పశుపక్షాదులతో పాటు సబ్బండ వర్గాల తాగు నీటికి కష్టాలు దూరమవవుతాయని భావించిన ఆయన ప్రాణాలకు తెగించి శ్రమదానం చేయడం పట్ల గ్రామస్తులు ప్రశంసల జల్లు కురిపించారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి


మృతి చెందిన ఎద్దు

**ధారూర్, సెప్టెంబర్ 5 (ప్రభాత వార్త):** విద్యుత్ షాక్‌తో ఓ ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన లాల్‌కోట గురప్ప అనే రైతు తన ఎద్దును మేత కోసం పొలా నికి తీసుకెళ్లాడు. మేత వేస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ తీగల కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు ఎద్దు విలువ రూ. 50 వేల వరకు ఉంటుందని ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు గ్రామస్తులు కోరుతున్నారు.

**బిఆర్ఎస్ సోషల్ మీడియా డైరెక్టర్ అక్రమ అరెస్టు బాధాకరం**

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్5, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సోషల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను అక్రమంగా అరెస్టు బాధాకరం అని బొంరాస్‌పేట్ మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు నేహ్రూ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదారాబాద్‌లో సైబర్‌క్రైమ్ పోలీసులు దిలీప్‌ను అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని, అయన ఇంటి నుండి ఎలాంటి కారణం చెప్పకుండా బలవంతంగా పోలీసులు తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. పోలీసుల తీరుపై బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ అయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్, బొంరాస్‌పేట్ బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు


పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు

**ధారూర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 5) :** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రైతులు జాగ్రత్తలు పాటించాలని తాండూర్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని రుద్రారం కొండాపూర్ ధర్మాపూర్ గ్రామాలలో శాస్త్రవేత్త యమునాతో కలిసి గ్రామాలలో సాగుచేసిన పత్తిపంటను పరిశీలించారు. లీ సందర భ్ంగా వారు మాట్లా దుతూ అధిక వర్షాల వల్ల పత్తి మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉందని దీనిని అధిగమించడానికి పలుసూచనలు చేవారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తర్ణ అధికారి సంతోష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : సిడిపిఓ


మాట్లాడుతున్న సిడిపిఓ కాంతారావు

**పెద్దేముల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** గర్భిణీల, బాలింతల, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఐసిడిఎస్ సిడి పిఓ కాంతారావుఅన్నారు. పోషణమాసం వారోత్స వాలను పుర స్కరించుకొని గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోని అంగన్‌వాడి-2 కేంద్రాన్నిసిడిపిఓ ఆకస్మి కంగా తనిఖీ చేసి పిల్లల బరువు, ఎత్తులు చూసారు. ఈ సందర్భంగా సిడిపిఓ కాంతారావు మాట్లాడుతూ గర్భిణీలు, పాలిచ్చె తల్లులకుఅంగన్‌వాడీ కేంద్రాలలో పాలు, గుడ్డుతో పాటు నాణ్యమైన భోజనం అందించబడుతుందని అన్నారు. గర్భిణీ, బాలింతలకు వారి పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిడిపిఓ శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ సునిత, అంగన్‌వాడి టీచర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

**కొల్చారం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా మండల ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో కొల్చారం మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏగొండ, అజప్పాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె. నారాయణలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను అందుకున్నారు. వీరిని జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీలకంఠంలు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.


వెల్జాల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానించిన నాయకులు


కుల్కచర్లలో బాలికల ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న విద్యార్థులు


ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

# సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే

**తలకొండపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్స వాన్నిపురస్కరించు కుని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మూజీబూర్ రహేమాన్ మాజీ ఎంపిసిటి అం బాజీ నాయకులు నరేందర్ గౌడ్ శేఖర్‌రెడ్డి విజయ్‌కుమార్ ప్రధానోపాధ్యాయులు నసీమా సుల్తానా ఉపాధ్యాయు లు కేశవులు శేఖర్ వెంకట్రామిరెడ్డి పరమేష్ శ్రీదేవి గీత పెర్సీస్ శోభా రహేమాన్ ప్రసూన ఆదర్శరావు ఆసియా విద్యాకమిటీ చైర్మన్ శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కుల్కచర్లలో..

**కల్కచర్ల, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** కుల్కచర్ల మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం వికారాబాద్ జిల్లా మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో అహర్నిశలు శ్రమిస్తున్న గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ ఆదర్శపాఠల చైర్మన్ గాజులక్ష్మి మహిపాల్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చందర్ భక్తవత్సలం కరుణశ్రీ సుహాసిని అకాడమిక్ ఎడ్యుకేటర్ వర్ల నర్సింలు వెంకట్ ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### నారాయణ పాఠశాలలో...

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 5) :** షాద్‌నగర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో గురువారం పాఠశాల స్థాపకులు నారాయణ, డిజిఎం రమణారెడ్డి, ఎజిఎం వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ ప్రతి గురువు తన శిష్యులు తనకన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, సమాజంలో గౌరవాన్ని దర్కించుకుంటే అదే తమకు గర్వకారణమని అన్నారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే అవకాశం ప్రపంచంలో కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే దక్కుతుందన్నారు. ప్రతి విద్యార్థి తమ ఉన్నతికి కారణమైన గురువులను ఈ సందర్భంగా తస్కరించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బొంరాస్‌పేట్‌లో..

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్5, ప్రభాతవార్త :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవంను బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల్లో అయన చిత్రపటంకు పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల టేకులగడ్డతాండలో యూత్‌ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేయడం జరిగిందని పాఠశాల ఎచ్‌ఎం తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తమకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను శాలువ పూలదండలతో సన్మానించారు. విద్యావనరుల కేంద్రం అవరణలో ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కరస్పాడెంట్ రాఘవేందర్ యాదవ్ ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియ జేస్తూ ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయులు ఎచ్‌ఎం హరిలాల్, అనిల్‌కుమార్, చంద్రశేఖర్, గౌరారం గోపాల్, వేణుగోపాల్, నీలకంఠం, శ్రీనివాస్, సురేష్, సోమ్లనాయక్, గౌస్, రాములు, హైమద్, పార్వతి, స్వరూప, శ్రీవాణి, కవిత, యాదమ్మ, నవనీత, అపర్ణ, సన, సమీన్, శ్రీలత, మహిళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కోట్‌పల్లిలో..

**కోట్‌పల్లి ,సెప్టెంబరు 05, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు మోత్కుపల్లి, రాంపూర్, బార్వాద్, ఎన్నారం, తదితర గ్రామాలల్లో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా జరి గాయి. రాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు విశ్వేశ్వర్ మాట్లాడుతూ. సమాజాన్ని తీర్చిదిద్దే గురువులకు నా వందనాలన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది ఉపాధ్యాయులు పేర్కొన్నారు, ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు అరుణ, గ్రామ ప్రజలు పురుషోత్తం పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

**ఆమనగల్లు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** అన్ని రంగాలలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత విలువైనదని, సమాజంలోని ఏ రంగానైన సృష్టించేది కేవలం విద్యారంగమేనని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను అన్నారు. ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాణ కర్తలని ఆయన అభివర్ణించారు. సెప్టెంబర్ 5 పురష్కరించుకుని ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పి. లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్త, డిస్ట్రిక్ట్ చైర్మన్ నటరాజ్‌యాదయ్యగుప్త, జూలూరి రమేశ్, అంజయ్యసునంద, బండెల రామచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, సూర్య ప్రకాష్, నల్లబోలు సుధీర్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రభుత్వ, నియోజకవర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 23 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసుకుని సన్మానించారు. శాలువా, పూలమాలలు, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి ప్రాముఖ్యత, విలువలను అభివర్ణిస్తూ కొనియాడారు. ఉపాధ్యాయులు అందించే విద్యతోనే అన్ని రంగాలు ముడిపడి ఉన్నాయన్నారు. మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరిస్తారని కొనియాడారు. గురువులను గౌరవించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. రేపటి సమాజాన్ని నిర్మించుకునేది కేవలం తరగతి గదులలో ఆరంభమవుతుందని చంద్రశేఖర్‌గుప్త అన్నారు. సన్మాన కార్యక్రమంలో పీఆర్‌ఓ పాష, జంగారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, తదితరులు ఉన్నారు.

### దౌల్తాబాద్‌లో..

**దౌల్తాబాద్ ,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండలం గోకఫస్లవాద్ గ్రామంలోని పైనీయర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారంరోజు ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...సమాజంలో విద్యార్థులకు దశ-దిశ నిర్దేశించడంలో వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక్కలాంటి వారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాసు, వీరేషం, సూధకర్, జగదీష్, రాజ్‌కమల్, అబ్దుల్‌రహీం, శ్రీనివాస్, నర్సిములు, శ్వేత, మహమూద, మంజుల, నజీమ, గీత, సౌమ్య, మౌనిక, మాధవి, మనీష, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### జోవియల్ స్కూల్‌లో..

**యాచారం సెప్టెంబరు5, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ అనుభూతులు ఆదర్శంగా ఉంటాయని జోవియల్ స్కూల్ ప్రిన్సిపల్ భాను రేఖ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం యాచారం మండల కేంద్రంలో గల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ఆయా తరగతులలో తోటి విద్యార్థులకు పాఠ్యంశాలను బోధనలు చేపట్టి ఉపాధ్యాయులు అనుభూతి పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం జరు పుకుంటున్నట్లు గుర్తు చేశారు. విద్యార్థి దశ ఎంతో అమూల్యమైనదని వారికి ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొని తమ ఆదర్శ ఉపాధ్యాయుల పోలీని ప్రవర్తన ఉండి గొప్ప అనుభూతి పొందే అవకాశం అన్నారు. కార్యక్రమంలో ఉత్తమంగా బోధన చేపట్టిన విద్యార్థిని ఉపా ధ్యాయులకు బహుమతులు ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్, సెప్టెంబర్ 5ప్రభాతవార్త** విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారిని ఉన్నత స్థానాల్లో రాణించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మురారి వశిష్ట, పీఎసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో ప్రశంసా పత్రాలను అందిస్తు ఘనంగా సన్మానించారు. కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండలాల నుంచి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు భారతి(ఎంపీపీఎస్ చిన్ననందిగామ) ఎం. వెంకటేషం(జపీహెచ్ఎస్ అంగడిరైచూర్)పరమేశ్వరీ(ఎంపీపీఎఎస్ చౌదర్‌పల్లి), బి. భవానీ(జడ్పీహెచ్ఎస్ బొంరాస్‌పేట్)పి. విజయరామారావ్ (జడ్పీహెచ్ఎస్ దుద్యాల)కె. వెంకటయ్య (ఎంపీయూపీస్ ఈర్లపల్లి)రత్నకల(ఎంపీయూపీఎస్ హస్నాబాద్) ఆశన్న, సుభాష్‌రెడ్డిలను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ఏన్గుల భాస్కర్, కేవీ. రాజేందర్, లోకూర్తి జయతీర్థాచారీ, కోట్రికె శ్రీనివాస్‌గుప్త, దాసప్పయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, అనంద్ లాహోటీ, దామోదర్‌రెడ్డి, డాక్టర్ సాకేత్, అశోక్‌కుమార్ కుల్కర్ణి, భీమరాజ్, శీలాదేవి, శ్రీశైలం పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్, సెప్టెంబర్ 5ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్‌లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాములు, కవి రచయిత మాసాని వెంకటయ్య, పాఠశాల ఫౌండర్ వెంకటయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ డివి. నరేష్‌రాజ్‌లను విద్యార్దులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయుల దినోత్సవం గురించి అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి విద్యార్దులకు వివరించారు. ఉపాద్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఉపాధ్యాయులు అంటే గురువు గురువు అంటే ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుల చేతుల్లో విద్యార్దుల భవిష్యత్తు ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్దులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళి వాళ్ళ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్య్త ఉపాధ్యాయులని అని తెలిపారు. కార్య క్రమంలో వైస్ ప్రిని ్సపాల్ సంతోషలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

### దేవరయాంజాల్‌లో హైస్కూల్‌లో..

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులను తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు ఎన్. లక్ష్మి నారాయణలు పాల్గొని సన్మానించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాదాకృష్ణ 136వజయంతి సందర్భంగ గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ వృతి మహాగొప్పదని, సమాజాభివృద్ధి కోసం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు ఎన్. లక్ష్మినారాయణ, నాయకులు పి. ధర్మారెడ్డి, వి. శశాంత్, సతీష్‌లు పాల్గొని ప్రధానోపాధ్యాయులు బాలేశ్‌ను, పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయవృత్తి పవిత్రమైనదని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, ఘణాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, మర్రిపల్లిగూడ, చౌదరిగూడ, వెంకటాపూర్, తేనుగూడెం, సాదత్‌ఆలీగూడ, లింగాపూర్, ఫకీర్‌టెక్యా తదితర గ్రామాల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకిషన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను విద్యార్థులు పూలదండ, శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులను గౌరవించి వారు చెప్పిన విద్యా, బుద్ధులను శ్రద్ధగా నేర్చుకోవాలని పలువురు హెచ్‌ఎంలు విద్యార్థులకు సూచించారు.


రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ప్రతినిధులు


సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు


ప్రిన్సిపల్ భానురేఖ శ్రీధర్ బాబును సన్మానిస్తున్న విద్యార్థులు


ఉపాధ్యాయులను సన్మానించిన జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు లక్ష్మినారాయణ


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు


లయన్స్‌క్లబ్ అద్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


జడ్పీహైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థులు

# విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం


రూ.1లక్ష 11వేల విరాళంను ఎమ్మెల్యేకు అందజేస్తున్న కాంగ్రెస్ నేత ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని, అలాంటి విద్యకు నిలయమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకోవడంతో మానవతాహృదయంతో స్పందిం చిన స్థానిక ఎమ్మెల్యే కళాశాల నూతన భవన నిర్మాణానికి అందరి సహకారంతో విరాళాలు సేకరించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎం.డి.ఇబ్రహీం అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణం కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఎం.డి.ఇబ్రహీం తన వంతు సహాయంగా రూ.1లక్ష 11వేల రూపాయలను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును నిలయమైన కళాశాల భవన నిర్మాణం చేపట్టాలనే సంకల్పంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టాడం అభినందనీయమని అన్నారు. కళాశాల నిర్మాణంతో తన వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందజేయాలని ఆయన పిలుపునిచ్చారు. మనందరి సహకారంతో నూతన భవనాన్ని నిర్మించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కళాశాల అధ్యాపక బృందం, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్‌రావు జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** మాజి మంత్రి స్వర్గీయ యం. మాణిక్‌రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మాణిక్‌రావు జయంతిని పురష్కరించుకొని తాండూరు పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ ముందు ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిదంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, కాంగ్రెస్ నాయకులు ఆర్బీఓఎల్ సీఈఓ బయ్యని శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు కరణం పురుషోత్తం రావు, ఉత్తంచంద్, డాక్టర్ సంపత్‌కుమార్, పి. బస్వరాజ్, లింగదల్లి రవికుమార్, అలీం, ప్రబాకర్ గౌడ్, వివిద మండలాల నాయకులు వేరువేరుగా మా ణిక్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ... తాండూరు ప్రాంతానికి మాణిక్‌రావు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మాణిక్‌రావు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిద మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాణిక్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కొత్తూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియా ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా అభ్యసించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ విష్ణుప్రియ మాట్లాడుతూ.....ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్య అంటే విద్యార్థులకు కేవలం పుస్తకజ్ఞానం ఇవ్వడం మాత్రమే కాదు, వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు సాఫల్యానికి బాటలు వేయడం కూడా ఆ మహత్తర కర్తవ్యాన్ని ఉపాధ్యాయులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులుగా ప్రతి ఒక్కరం విద్యార్థుల జీవితాలల్లో మార్గదర్శకులు, స్పూర్తిదాతలు, మీశ్రద్ధ, సహనంతో వారి భవిష్యత్తు నిర్మితమవడానికి అహర్నిశలు కృషి చేయడమే తమ విధిగా నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు మా పాఠశాల ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో మీరు అందించిన సహకారం, కృషి మరువలేనిది. మీ పట్టుదల, అంకితభావం వల్లే మనం ఈ స్థాయికి చేరుకున్నాం. దీంతో ఉపాధ్యాయులందరికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**ఉత్సవాల్లో డిజేలకు అనుమతి లేదు: ఎస్ఐ శంకర్**



వినాయక ఉత్సవ శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

**యాలాల సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని యాలాల ఎస్.ఐ.ఎ.శంకర్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో ఎట్టి పరిస్థితుల్లో డిజేలకు అనుమతి లేదని ఆయన తెలిపారు. ఉత్సవాల్లో రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే నిర్వాహకులు భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులతో, మత పెద్దలు, యువజన సంఘనాయకులు, గ్రామ పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్ఐ మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటునకునిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున ఉత్సవాల్లో డిజేలకు అనుమతిలేదన్నారు. మండపాల వద్ద 24 గంటలు ఒక్కరు తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి ఉత్సవాల్లో హంగమా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా నిమజ్జనం రోజున అన్యమతస్థులను కించపరిచేలా వ్యవహరిస్తే పరిణామాలు సీరియస్‌గా ఉంటాయని శంకర్ హెచ్చరించా రు. డిజేల శబ్దంతో రోగులకు, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే నిర్వాహకులపై చర్యలుంటాయన్నారు. అన్య మతస్థుల ప్రార్థనా మందిరాల వద్ద రెచ్చగొట్టేలా వ్యవహరించరాదని, అందరినీ కలుపుకొని ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్.ఐ. సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల ఎఎస్ఐ యాదయ్యగౌడు, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు,

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ సత్యనారాయణ

**కొందుర్గు, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** గణేష్ ఉత్సవాలను అందరు కలిసి ఐక్యమత్యంతో భక్తి శ్రద్దలతో శాంతియుతంగా జరుపుకోవాలని షాద్‌నగర్ రూరల్ సీఐ సత్యనారాయణ కోరారు. గురువారం నాడు స్థానిక జీఎం పటేల్ పంక్షన్‌హాల్‌లో ఉమ్మడి మండలాలకు చెందిన శాంతి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ... వినాయక చవితి నుంచి 9 రోజుల పాటు జరిగే వినాయక ఉత్సవాలను కులమతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ప్రతిష్టించే వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. విద్యుత్ పరిమిషన్ తీసుకోవాలన్నారు. ఉత్సహ కమిటీ వారు నిమజ్జనం రోజు సకాలంలో ఊరేగింపు తీసి తొందరగా నిమజ్జనం చేయాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల తహాసీల్దార్లు రమేష్‌కుమార్, జగదీశ్వర్, ఎంపీఓ ప్రవీణ్, విద్యుత్ ఏఈలు, ఎస్సైలు కృష్ణయ్య, ఉత్సవా కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారింజ ప్రాజెక్టును పరిశీలించిన మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను, వరద నీటితో నిండుకున్న నారింజ ప్రాజెక్టును గురువారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం పరిశీలించారు. ఈ సందర్బంగా నరోత్తం మాట్లాడుతూ వృధాగా పోతున్న నారింజ నీటిని అరికట్టాలని నరోత్తం డిమాండ్ చేశారు. వరద నీరు ప్రవహించే నాలాలను, వాగులను కొందరు కబ్జాదారులు కబ్జా చేయడం, కుదించడంతోనే వరద నీరు దారి మళ్లి రోడ్లపైకి ఇండ్లలోకి చేరుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోడంతోనే నేడు ప్రజలు వస్థలు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. నారింజ ప్రాజెక్టు నుంచి నీరు వృధాగా పోకుండా చుట్ట పక్కల భూగర్భజలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నారింజ కింద ఉన్న 3 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే విధంగా చూడాలని సూచించారు. నారింజను ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా మర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జి నర్సింలు, షాహీద్ పటేల్ ఉన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ, బికాం, బిఎస్సి కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు 2024,25 విద్యా-సంవత్సరంలో డిగ్రీలో చేరేందుకు ఇది చివరి అవకాశం అన్నారు.

# భక్తిశ్రద్ధలతో రాందేవ్‌బాబాకు పూజలు

## ఆలయానికి పాదయాత్రగా మార్వాడి సంఘం నాయకులు



పాదయాత్ర నిర్వహిస్తున్న మార్వాడి సంఘం నాయకులు

**కొత్తూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** రాజస్థాన్ రాష్ట్రం మార్వాడి వారు నిత్యం ఆరాధ్య దైవంగా పూజించే రాందేవ్ బాబా సోమవారం తన జయంతి సందర్భంగా కొత్తూర్ పురపాలక కేంద్రానికి చెందిన రాం దేవ్‌బాబా సేవా సమితి అధ్యక్షులు అరవింద్ మీర్జా, నిర్మల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండ్ల రసాలు, మజ్జిగ ప్రజలకు అందజేశారు. అనంతరం కొత్తూర్ నుండి శివరాంపల్లిలో ఉన్న రాందేవ్ బాబా మందిరం వరకు మార్వాడి సంఘం నాయకులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఈ యొక్క రాందేవ్ బాబా యాత్ర గత 17సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. రాం దేవ్‌బాబా అజ్మీల్ తన్వర్, మీనాల్‌దేవి దంపతులకు జన్మించిన రాందేవ్‌బాబా ఎన్నో శక్తులు కలిగి ఉన్న మహానుభావుడు అని తెలిపారు. భారతదేశంలోని రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన హిందూ దేవత రాందేవ్‌బాబా అతను 12వ శతాబ్దపు పాలకుడు, అద్భుత శక్తులను కలిగి ఉన్నాడని తెలిపారు. రాందేవ్ బాబా పుట్టిన తేదీన భారతదేశంలో అతని భక్తులు ప్రతి సంవత్సరం పెద్ద పండుగలగా జరుపుకుంటారు. ఇది హిందువుల క్యాలెండర్ ప్రకారం భాద్రపద మాసంలోని శుక్లపక్షంలో వస్తుంది. రాజస్థాన్‌లో ఈరోజు ప్రభుత్వ సెలవుదినంగా పరగణించబడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సాజన్‌లాల్, నిమిచందు, హరిలాల్‌శర్మ, మనోజ్ వైష్ణవ్, ఆశోక్‌పటేల్ హక్కు, చందు, బన్వర్‌లాల్, సునీల్, హనుమాన్, చేతన్, కలురామ్, పప్పు, ముఖేష్, భాకర్, మోహిత్‌పాల్ తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు దౌల్తాబాద్ ఎస్ఐ రవిగౌడ్ గురువారంరోజు అందించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన క్రిష్ణకుమార్, బాలంపేట్ గ్రామానికి చెందిన నరేష్‌గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన మొబైల్ ఫోన్లు పోయినట్లు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆ ఇద్దరు వ్యక్తుల యొక్క ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని ఎస్సై తెలిపారు.

## ఆవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**178 మంది ఉపాధ్యాయులను సన్మానించిన శాఖ**




ఆవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** ఆవోపా షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు షాద్‌నగర్ పట్టణం కేఎన్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్ అధ్యక్షులు ఎల్కుర్తి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ హాజరయ్యారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని మాటాల్లో వివరించలేమని వారు తెలిపారు. విద్యార్థి ఉన్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధనలో నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాశాఖలో వివిధ స్థాయిలో పనిచేసిన డీప్యూటీ డీఈఓ విశ్రాంత అధికారులు, విశ్రాంతి ఉపాధ్యాయులతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న 178 మంది ఉపాధ్యాయులను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. దాతలు కొట్ర శ్రీధర్, పలపట్ల ఆనంద్‌బాబు, శ్రీ బీఏఎం డిగ్రీకళాశాల, విజేత జూనియర్ కళాశాల, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒకేషనల్ కళాశాల సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా షాద్‌నగర్ శాఖ కార్యదర్శి శివకార్తీక్‌కుమార్, ఆర్థిక కార్యదర్శి ధర్మపురం మనోజ్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సభ్యులు బెజుగం రమేష్, ఆవోపా రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఆవోపా రాష్ట్ర సెక్రటరీ స్వరాజ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వాన్ని తీసుకునేలా కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య**



సభ్యత్వనమోదులో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య

**కేశంపేట, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** కేశంపేట మండల కేంద్రంలోని బిఎస్‌వై గార్డెన్‌లో గురువారం బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు రొల్ల రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో బిజెపి చేపడుతున్న పలు అభివృద్ధిని చూసి భారతీయ జనతాపార్టీలో సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానిదే అదికారం అని అందుకు బిజెపి కార్యకర్త ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం తీసుకునేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోటే శ్రీనివాస్ ఉదయ్‌గౌడ్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి మరియు శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు మోర్చా సభ్యులు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే నవజాత శిశువులు ఆరోగ్యంగా ఉంటారని కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మి అనంద్, రియాజ్ అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమం లో గురువారం అంబేద్కర్ భవనంలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సుపోసిత కిషోర బాలికలే రేపటిన శక్తి వంతమైన మహిళలు అన్నారు. అంగన్‌వాడీల్లో అందించే పౌష్టిక ఆహారం గర్భిణీలు, శిశువులకు శక్తిని ఇస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీడీఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, అశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**రామాయంపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి చెప్పారు. గురువారం సర్వేపల్లి జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయునిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం సీనియర్ అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు.

## పాఠశాలలో వాలంటర్ ఏర్పాటు



**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా వాలంటర్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు వాలంటర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా మాజి ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి స్పందించి వాలంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. వాలంటర్‌కు నెలకు రెండువేల వేతనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, రాములు, కుమార్, వెంకటయ్య, అప్పలరాజు, సతీష్ తదితరులు ఉన్నారు.

## గురుపూజోత్సవంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు సన్మానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



కొదండరామ్‌ను సన్మానించిన రవిప్రకాశ్

గురుపూజోత్సవం సందర్భంగ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఒస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ కలిసి సన్మానించి ఉపాద్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఆయనను నగరంలోని నివాసంలో కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా రాణించటం తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి ఫలితమని అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు, సకలజనుల సమ్మె, పలు పోరాటాలు చేసి తెలంగాణను సాధించుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పొన్నాల్ గ్రామాన్ని శామీర్‌పేట మండలంలోనే కొనసాగించాలి

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామాన్ని యధావిధిగా శామీర్‌పేట మండలంలోనే కొనసాగించాలని, మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేయవద్దని, లేదా తూంకుంట మున్సిపాల్టీలో విలీనం చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను పొన్నాల్ గ్రామ నాయకులు కలిసి కోరారు. గురువారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ నుంచి టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ నివాసంకు పొన్నాల్ గ్రామ నాయకులు వెళ్లి కలిసి పొన్నాల్ గ్రామాన్ని మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేయవద్దని కోరారు. పొన్నాల్ గ్రామాన్ని యధావిధిగా శామీర్‌పేట మండలంలోనే ఉంచాలని, లేదా అవసరమైతే బొమ్మరాసిపేట్, బాబగూడ, శామీర్‌పేట గ్రామాలతో పాటు పొన్నాల్ గ్రామాన్ని తూంకుంట మున్సిపాల్టీలో విలీనం చేయాలని కోరారు. ఈ సందర్బంగ ఆయన స్పందిస్తూ శామీర్‌పేట మండలంలోనే పొన్నాల్ గ్రామం ఉండేలా చూస్తానని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతానని ఆయన స్పష్టం చేశారు. ఆయనను కలిసిన వారిలో ఎంసి పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, పొన్నాల్ గ్రామ మాజీ సర్పంచు బి సుకన్యసత్యనారాయణగౌడ్, మాజీ ఉపసర్పంచు జి.రమేశ్, కాంగ్రెస్ నాయకులు వై.నాగేశ్వర్‌గౌడ్, రమేశ్, రఘురెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబాక్

**కేశంపేట, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** కేశంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా 30 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాం అలి, ఆర్ఐ నివేదిత మాజీ జెడ్పిటిసి విశాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం నాయ కులు సురేష్‌రెడ్డి కర్ణాకర్ రెడ్డి శ్రీధర్‌రెడ్డి గిరియాదవ్ భాస్కర్ పెంటయ్య దర్శన్ పర్వతాలు పాండు రాములు అమేర్ లింగం యాదవ్ శ్రీనాథ్ జంగయ్య మల్లయ్య సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన సెట్విన్ చైర్మన్

**జహీరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పట్టణంలో దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి గురువారం పట్టణంలో అల్లీపూర్, మూస నగర్, ఫయ్యాజ్ నగర్‌లలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కాలనీల్లో కొట్టుకు పోయిన రోడ్లను, దుర్గందంగా మారిన మురుగు కాల్వలను ప్రత్యక్షంగా పరిశీలించారు. జహీరాబాద్ నుంచి అల్గోల్‌కు వెళ్లే దారిలో వంతెనను, రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను చైర్మన ఆదేశించారు. మున్సిపల్ భవనంలో మట్టి గణపతి విగ్రహా లను పంపిణిచేశారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఆయాశాఖల అధికా రులు, ప్రజాప్రతినిధులు, సర్వజనిక్ ఉత్సవ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## సర్వేపల్లికి ఘన నివాళులు

**ఝరాసంగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఝరాసంగంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో సర్వేపల్లి రాధ కృష్ణన్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్వేత, ఉపాధ్యాయులు జి మల్లయ్య, బబి సాయికుమార్, బి శ్రావణి, బి ఈశ్వరమ్మ, స్రవంతి, నాగజ్యోతి, రరోజా, జి లక్ష్మి, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.



మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పూజిద్దాం

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ**

**కడ్తాల్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలని గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. గురువారం కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సుమారు 1500 మట్టి గణపతి ప్రతిమలను మొదటగా పూజారి శ్రీధర్ పంతులుకు అందజేసి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. మట్టి గణపతి విగ్రహాల ఏర్పాటుతో కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. మట్టి గణపతులు పూజించడం ద్వారా పర్యావరణం పదిలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో రసాయన రంగులు ఉపయోగించి తయారు చేసే విగ్రహాలు అందంగా కనిపించినా చెరువుల్లో నిమజ్జనం చేసినప్పుడు ఆ జలాలు కలుషితం అవుతాయని అన్నారు. మట్టి గణపతిని ఇంట్లోనే నిమజ్జనం చేసుకోవచ్చని ఆ నీటిని నీటిమొక్కలకు ఉపయోగించుకునే వీలుటుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ జంగయ్య, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవులు, మండల కార్యదర్శి రామకృష్ణ ట్రెజరర్, వీరేంద్ర, అర్థం శేఖర్, రవి, సత్యనారాయణ, గుద్దేటి రఘు, సాయి, వంశీ, బొగ్గారపు వీరేశం, శేఖర్, రాజు రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, ఉపసర్పంచ్‌లు కడారి రామకృష్ణ, పాండు, వినోద్, పొట్టి శ్రీను, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, ఎండి ఇర్షాద్, కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలలీ, ఎండి ఇర్షాద్, మంగళపల్లి నరసింహ, హెచ్‌ఆర్ రమేష్, హనుమాన్ యూత్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, మహెందర్‌రెడ్డి, తరుణ్, సురేష్, పోతుగల్ల మహేష్, అంజినాయక్, శ్రీకాంత్, సాయి, కృష్ణ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్

**కడ్తాల్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** మండలంలో ఇటీవల మృతి చెందిన వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబబానికి రూ. 5 వేల చొప్పున 8 కుటుంబాలకు రూ. 40 వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ చేతుల మీదుగా అందించారు. ముందుగా కడ్తాల్ గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధిగారి జంగయ్య, మంకీ రాములు, సుధ, జంగమ్మ, బాలచారి, గొంగల వెంకటమ్మ, బాలమణి గాన్గుమర్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలో కానుగు బావి తండాకు చెందిన నేనావత్ అనిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి రూ.5 వేలు అందించగా ఎక్కువైపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన ఏదుల నారయ్య కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాండు, డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు నరసింహ, లక్ష్మణాచారి, మల్లయ్య, శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, శ్రీను, పాండు, మల్లేష్, సురేష్, మహేష్, అంజి, రాజు, చందర్, కృష్ణయ్య, నరసింహ, గౌడ్, రాజు జెడిఎన్ వ్యవస్థాపకులు రమేష్, రాఘవచారి, కృష్ణ, లక్ష్మణ్, రూప్‌సింగ్, వినోద్, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదం కేసులో నిందితుడికి శిక్ష ఖరారు

**-ఏడాదిన్నర జైలు శిక్ష..వెయ్యి రుపాయల జరిమానా**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఆరు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి గురువారం న్యాయస్థానం శిక్షను ఖరారు చేసింది. రాచకొండ కమీషనరేట్ పరిధిలోని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం క్రైమ్ నెంబర్. 189/2018 కేసులో నిర్లక్ష్యంగా వాహానం నడిపి రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని ఢీకొట్టి అతని మరణానికి కారణమైన నిందితుడు జనగామ జిల్లా లింగాల ఘనాపూర్‌కు చెందిన గుర్రం శ్రీనివాస్ (29)కు కోర్టు ఏడాదిన్నర కఠిన కారాగార శిక్ష విధించింది. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈకేసులో ఐపీసీ 304-ఏ సెక్షన్ కింద సీసీ నెంబర్. 2622/2018 లో ఎల్‌బి నగర్ 5వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్-మేడ్చల్ మల్కాజ్‌గిరి న్యాయమూర్తి నిందితుడిని దోషిగా నిర్ధారించి ఏడాదిన్నర కఠిన కారాగార శిక్షతో పాటు వెయ్యి రుపాయల జరిమానా విధించారు. అప్పటి ఎస్ఐ సిహెచ్.శేఖర్, ఏపీపీ శంబోజీరావు, సీడీఓ కాశీంసాహెబ్‌లు కోర్టుకు హజరై మృతుని పక్షాన వాదించి నిందితుడికి జైలు శిక్ష పడేలా పనిచేశారని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**కేశంపేట, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** కేశంపేట మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామంలో నీదూరం లక్ష్మమ్మ బుర్రి భూపాల్‌రెడ్డిలకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను తాజామాజీ సర్పంచ్ కృష్ణయ్య మరియుతాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ అనుమగళ్ల రమేష్ చేతులమీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాలరెడ్డి శ్రీనివాసులు చంద్రారెడ్డి భావనల రాజు తిరుమలయ్య కృష్ణయ్య మల్లేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలి అనాథలుగా మారిన తల్లి కూతురుకు దాతలు అండగా నిలుస్తున్నారు. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన మల్లుపల్లి అనసూయ భర్త చనిపోవడంతో కూతురుతో కలిసి ఇంట్లో నివాసం ఉంటుంది. భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి అనాథలుగా మారడంతో గురువారం నాడు డాక్టర్ మోహన్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం అందజేసి అండగా నిలిచారు.